RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 233 పేజీలు - 08 బుధవారం 16 జులై 2025

## బండి సంజయ్, ఈటెల రాజేందర్‌లకు హైకోర్టులో ఊరట

**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 15:** కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌లకు హైకోర్టులో ఊరట లభించింది. గతంలో ఇద్దరిపై నమోదయిన కేసులను హైకోర్టు కొట్టివేసింది. కెసిఆర్‌పై 2023లో అనుచిత వ్యాఖ్యలు చేశారని బండి సంజయ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టి వేయాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్ విచారించిన ధర్మాసనం ఆయనపై నమోదయిన కేసులను కొట్టివేసింది. ఇప్పటికే 2021 నవంబర్ 15న ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అనుమతి లేకుండా భారీ వాహనాలతో ర్యాలీ నిర్వహించారని ఎన్నికల అధికారి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉండగా, ఇటీవల హైకోర్టు కొట్టివేసింది. తాజాగా మరోక కేసు కొట్టివేయడంతో ఆయనకు భారీ ఊరట లభించినట్లయింది. కాగా, మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్ కమలాపూర్‌లో నిర్వహించిన ర్యాలీలో అనుమతి లేకుండా బాణా సంచా కాల్చారని పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టి వేయాలంటూ ఈటెల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం ఆయనపై నమోదయిన కేసును కొట్టివేసింది.

# భారత్‌లో టెస్లా

ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం

-ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఫడ్నవీస్



2లో

# ముగిసిన శుభాంశు రోదసీయాత్ర

క్షేమంగా భూమ్మీదకు చేరుకున్న భారత వ్యోమగామి

ప్రధాని మోడీ తదితరుల శుభాకాంక్షలు

**తొలి అక్షరం/కాలిఫోర్నియా, జులై 15:** భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసీయాత్ర ముసిగింది. ఆయన తిరగి క్షేమంగా భూమ్మీదకు చేరుకున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్ష పరిశోధన కేంద్రం ఐఎస్ఎస్‌కి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా తిరిగి భూమిపైకి చేరుకున్నారు. అంతరిక్షంలో ఆయన 18 రోజులు గడిపారు. మిగతా2లో...



## విద్యార్థుల మరణాలకు రేవంత్ బాధ్యత వహించాలి: కేటీఆర్

ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్న కేటీఆర్

రేవంత్ ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శ



2లో

## బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకు గుర్తింపు తెచ్చాయన్న ముఖ్యమంత్రి

దేశంలోని వ్యాక్సిన్లలో 33 శాతం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నామని వెల్లడి

ఇక్కడి వ్యాక్సిన్లను ప్రపంచ దేశాలకు సరఫరా చేశామన్న రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 15:** ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చాయి. దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచాన్ని కోవిడ్ భయపెడుతున్న సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేశాం. మిగతాది 2లో...



# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

మార్నింగ్ వాక్ చేస్తున్న సిపిఐ నేతపై కాల్పులు

కాల్పుల్లో చందునాయక్ అక్కడిక్కడే మృతి

పది బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు



2లో



# అమిత్ షాతో భేటీ

ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కలిసిన ఏపీ సీఎం చంద్రబాబు

ఏపీకి మరింత ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి

**తొలి అక్షరం/ఢిల్లీ: జులై 15:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రితో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి మరింత ఆర్థిక సహాయం అందించాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. రాష్ట్రం ఇంకా తీవ్ర ఆర్థిక వనరుల కొరతను ఎదుర్కొం టున్నందున, ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిన పెట్టడానికి కేంద్రం సహాయం అవసరమని ఆయన అమిత్ షాకు వివరించారు. చంద్ర బాబు వివిధ ప్రాజెక్టులు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం ఆవశ్యకతను వివరించారు. రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొన్న ఆర్థిక నష్టాలను పరిగణనలోకి తీసుకోవాలని 16వ ఆర్థిక సంఘాన్ని కూడా ఆయన అభ్యర్థించారు. మిగతాది 2లో...



# ఫ్యూచర్ సిటీ గేమ్ ఛేంజర్

- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 15:** ఫ్యూచర్ సిటీ తెలంగాణ అభివృద్ధికి గేమ్ ఛేంజర్ అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. మూసీ పునర్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు పూర్తయితే హైదరాబాద్ అభివృద్ధి ఊహకు అందదని ఆయన అన్నారు. తెలంగాణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమావేశంలో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇది ప్రజల ప్రభుత్వం పారిశ్రామికవేత్తలు ఎప్పుడైనా సీఎం రేవంత్ రెడ్డి, యావత్ కేబినెట్, ఉన్నతాధికారులను సంప్రదించ వచ్చని అన్నారు. మా ప్రభుత్వ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని, పెండింగ్ పవర్ బిల్లుల వన్ టైం సెటిల్మెంట్ గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ప్రభుత్వం మిగతాది 2లో...

# తెలంగాణకు అన్యాయం జరగదు

☛బనకచర్లపై వాదనలు గట్టిగా వినిపించాలి ☛కేంద్ర హోంమంత్రి బండి సంజయ్



**తొలి అక్షరం/కరీంనగర్,జూలై15:** తెలంగాణకు కేందప్రభుత్వం ఎప్పుడూ అన్యాయం చేయదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశంలో మన తెలంగాణ వాదాన్నిసీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా వినిపించాలని కోరారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమానమేనని నొక్కిచెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వివరించాలని సూచించారు. మంగళవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర సర్వేలో బీసీలు 51 శాతం.. కాంగ్రెస్ సర్వేలో మాత్రం 46 శాతమా అని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలపడం ఏంటని నిలదీశారు. బీసీలకు మిరిచ్చేది కేవలం ఐదు శాతమేనని చెప్పుకొచ్చారు. మిగతాది 2లో...



2లో

## గోదావరిఖనిలో ఇద్దరు మావోల లొంగుబాటు



2లో

ఆర్డినెన్స్ ఆమోదం పొందిన వెంటనే ఎన్నికల ప్రక్రియ చేపట్టాలి: ఆర్. కృష్ణయ్య

# ఫోన్ ట్యాపింగ్ కేసు

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సిట్ పిలుపు



**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 15:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కేసులో విచారణకు హాజరు కావాలని ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నను సిట్ అధికారులు మంగళవారం నోటీసులు జారీ చేశారు. 17వ తేదీన జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాలయానికి రావాలని ఆయనకు ఆ నోటీసుల్లో సూచించారు. మరో వైపు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావును మంగళవారం సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. అందులోభాగంగా దాదాపు 8 .30 గంటల పాటు- ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయనకు పలు ప్రశ్నలు సంధించి.. పలు కీలక విషయాలు రాబట్టినట్లు- తెలుస్తుంది.??ఇప్పటికే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో పలువురు పోలీస్ ఉన్నతాధికారులను సిట్ అధికారులు విచారించారు. ప్రభాకర్ రావు ఆదేశాలతో తాము ఇదంతా చేశామని సిట్ అధికారుల ఎదుట వారంతా స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ ఫోన్ ట్యాపింగ్ మిగతాది 2లో...

# భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా

## ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం -ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఫడ్నవీస్

**తొలి అక్షరం/ముంబై, జులై 15:** టెస్లీ కార్లు ఇక భారత రోడ్లపై పరుగెట్టనున్నాయి. ఎంతోకాలంగా అభిమానులు ఎదురు చూస్తున్న ఘడియ వచ్చింది. అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ముంబయిలో తొలి షోరూంను మంగళవారం ప్రారంభించింది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని మార్కర్ మ్యాక్సిటీ మాల్‌లో దానిని తెరిచింది. ఈ షోరూం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ హాజరయ్యారు. భారత్‌లో తొలిగా ముంబైలో అడుగుపెట్టిన ఈ సంస్థకు ఘనంగా స్వాగతం చెప్పారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడణవీస్ మాట్లాడుతూ టెస్లా సరైన రాష్ట్రం, నగరాన్ని ఎంచుకుంది. ఈ కంపెనీ కార్ల డిజైన్, ఇన్నోవేషన్‌పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. 2015లో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు తొలిసారి టెస్లా కారులో తిరిగానని ఫడణవీస్ అన్నారు. టెస్లా దీర్ఘకాలిక ప్రణాళికల గురించి ఎన్నో ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ.. ప్రస్తుతానికి స్థానికంగా దీని తయారీపై ఎలాంటి ప్రకటనా వెలువడలేదు. భారత్‌లో ఈ ఎలక్ట్రిక్ కార్ల తయారీకి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలపై ఆశాభావం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా 'మోడల్ వై' కారును సంస్థ ఆవిష్కరించింది. తొలుత 'మోడల్ వై' ఈవీలను -టె-స్లా భారత్ మార్కెట్లో విక్రయించనుంది. ఇక్కడ ఆర్‌డబ్ల్యూడీ వెర్షన్ (బేస్)



'మోడల్ వై' ఆన్‌రోడ్ ధర రూ.61.07 లక్షలుగా నిర్ణయించింది. లాంగ్‌రేంజ్ వెర్షన్ ధర రూ.69.15లక్షలుగా ఉంది. బేస్ మోడల్ ధర అమెరికాలో 44,990 డాలర్లు (రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్లు (రూ.31.57లక్షలు) జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09లక్షలు)గా ఉంది. దిగుమతి సుంకాలు, రవాణా ఖర్చుల కారణంగా భారత్‌లో దీని ధర ఎక్కువగా ఉంది. కొన్నిరోజుల క్రితం భారత రోడ్లపై 'మోడల్ వై' ను పరీక్షించిన సంగతి తెలిసిందే. ముంబయి-పుణే జాతీయరహదారిపై ఈ వాహనం దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది. ఇది పూర్తిగా అప్‌డేట్ అయిన మోడల్ కారుగా నిపుణులు గుర్తించారు. దీని కోడ్‌నేమ్ జునిపెర్. అడ్వాన్స్‌డు వర్షన్‌ను అమెరికా,



కెనడా మార్కెట్లలో వీటిని విక్రయిస్తున్నారు. దీని సీ షేప్‌లోని ఎల్‌ఈడీ లైట్లు-, ట్విన్ స్పోక్ అలాయ్ వీల్స్, -టె-స్లా ప్రత్యేకతను తెలిపే గ్లాస్ రూఫ్ ఉన్నాయి. ఇది భారత్‌లో ఆరు రంగుల్లో లభించవచ్చని భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా మోడల్ వై కారు ఆల్‌వీల్ డ్రైవ్‌గా లభిస్తోంది. వీటిల్లో లాంగ్ రేంజ్ బ్యాటరీ ప్రత్యేకత. ఒక్కసారి ఛార్జి చేస్తే 500-600 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. కేవలం 4.6 సెకన్లలో గంటకు 0-96 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంటుంది. అత్యధికంగా గంటకు 200 కి.మీ. వేగంతో ప్రయాణించగలదు. దీనిలో భారీ 15.4 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను అమర్చారు. వెనక సీట్లలోని ప్యాసింజర్ల కోసం 8 అంగుళాల ప్రత్యేకమైన స్క్రీన్ కూడా ఉంటు-ంది. అడాస్ ఫీచర్లు, వైర్‌లెస్ ఫోన్ ఛార్జింగ్ వంటి హంగులు ఇందులో కస్టమర్లకు లభించనున్నాయి.

# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

### - మార్నింగ్ వాక్ చేస్తున్న సిపిఐ నేతపై కాల్పులు - కాల్పుల్లో చందునాయక్ అక్కడిక్కడే మృతి - పది బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 15:** హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో కాల్పుల కలకలం రేగింది. సీపీఐ నేత చందు నాయక్‌పై ప్రత్యర్థులు కాల్పులు జరిపారు. మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు-చేసుకుంది. శాలివాహననగర్‌లోని పార్క్ వద్ద సీపీఐ నేతపై దుండగులు కాల్పులు జరిపారు. మంగళవారం ఉదయం చందు నాయక్ వాకింగ్ చేసి ఇంటికి వెళు_న్న సమయంలో ప్రత్యర్థులు కాపు కాచి మరీ హత్య





చేశారు. స్నేహితులతో కలిసి నడుచుకుంటూ వెళ్తున్న ఆయనను అడ్డగించిన ప్రత్యర్థులు ముందుగా అతడి కళ్లలో కారం కొట్టారు. దీంతో భయాందోళనకు గురైన చందు అక్కడి నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు పరిగెత్తాడు. అయితే చందును వెంటాడి వెంబడించి మరీ గన్‌తో నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారు దుండగులు. దీంతో చందు నాయక్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆపై అక్కడి నుంచి దుండగులు స్విఫ్ట్ కారులో పరారయ్యారు. హత్య సమయంలో ఐదుగురు ఉన్నట్లు ప్రాథమిక అంచనా. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని చందు నాయక్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పాత కక్షలే హత్యకు కారణాలుగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. నాగరకర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన చందు నాయక్ కుటుంబంతో చైతన్యపూరిలో నివాసం ఉంటున్నారు. మృతుడు గతంలో ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సీపీఐ నేత చందు నాయక్ హత్యపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యను స్థానిక నేతలు ఖండించారు.

# గోదావరిఖనిలో ఇద్దరు మావోల లొంగుబాటు



**తొలి అక్షరం/పెద్దపల్లి,జూలై15):** పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో మావోయిస్టు ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఇద్దరు నేతలు పోలీసులకు లొంగిపోయారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈ వివరాలను వెల్లడించారు. లొంగిపోయిన మావోయిస్టుల్లో ఒకరు తెలంగాణ రాష్ట్ర కమిటీ- సభ్యుడు ఆత్రం లచ్చన్న అలియాస్ గోపన్న కాగా, మరొకరు బస్తర్ ఏరియా కమిటీ- కార్యదర్శిగా పనిచేసిన చౌదరి అంకూభాయ్. వీరిద్దరూ గత 30 ఏళ్లుగా మావోయిస్టు ఉద్య మంలో క్రియాశీలంగా పాల్గొంటూ అజ్ఞాత జీవితం గడిపారు. ముఖ్యంగా లచ్చన్న మంచిర్యాల జిల్లా చెన్నూరు సమీపంలోని పారుపల్లి గ్రామానికి చెందినవారు. పార్టీ లోపలున్న అనేక విభేదాలు, ఆరోగ్య సమస్యలు, వయస్సు పెరుగుతున్న కొద్దీ ఒడిదుడుకుల జీవితాన్ని కొనసాగించడం కష్టంగా మారటంతో ఈ నేతలు రహస్య అజెండాను విడిచి ప్రభుత్వానికి లొంగిపోయినట్లు- తెలుస్తోం ది. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. పోలీస్ శాఖ తరఫున లచ్చన్నకు రూ.20 లక్షలు, అంకూభాయ్‌కు రూ.5 లక్షలు నగదుగా బహుమతిగా అందజేశారు. వీరి లొంగింపు మావోయిస్టు ఉద్యమానికి మరో తీవ్రమైన దెబ్బగా భావిస్తున్నారు. లొంగిపోయినవారికి ప్రభుత్వం పునరావాసం, భద్రతతో పాటు- జీవనోపాధి కల్పనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేస్తుందని అధికారులు పేర్కొన్నారు. గతంలో మాదిరిగానే ప్రభుత్వ విధానాల ప్రకారం ఈ దంపతుల పునర్వాస ప్రక్రియ చేపడతామని తెలిపారు. ఈ లొంగింపు ఘటనతో మావోయిస్టు ఉద్యమ బలహీ నపడుతున్న సంకేతాలే తెలుస్తున్నాయి. అటు పోలీసుల వ్యూహాత్మక చర్య లు, ఇటు ప్రభుత్వ పునరావాస పథకాలు ప్రభావితం చేస్తున్నట్లు- నిపుణుల అభిప్రాయం.

# ఫ్యూచర్ సిటీ గేమ్ ఛేంజర్

(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమలు పౌర సమాజం అంతా కలిసి పని చేద్దాం.. హైదరాబాదులో సృష్టించే సంపదను రాష్ట్రంలోని ప్రతి ఇంటికి తీసుకెళ్దామని, సంపద సృష్టించడం ఒక సాధన మాత్రమే మన ప్రజల గౌరవాన్ని పెంపొందించడం వారి ఆశయాలను నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యమన్నారు భట్టి విక్రమార్క. తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ కీ వందేళ్ల పైగా అనుభవం ఉందని, హైదరాబాద్ నగరం ఒక వర్తక నగరం నుంచి ప్రపంచ స్థాయి నగరంగా ఎదిగే వరకు ప్రతి దశలోనూ ముందు నడిచిందన్నారు.

# తెలంగాణకు అన్యాయం జరగదు

(మొదటి పేజీ తరువాయి)

బీసీ ఆర్డినెన్స్‌ను తాము వ్యతిరేకించమని స్పష్టం చేశారు. బీసీల్లో ముస్లింలను కలిపితే ఆ ఆర్డినెన్స్‌ను మాత్రం అడ్డుకుంటామని హెచ్చరించారు. బీసీలను రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తోందని.. ఈ మోసంపై బీసీ సంఘాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలిపితే.. కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

(మొదటి పేజీ తరువాయి)

కేసు వెలుగులోకి వచ్చిన వెంటనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి పోయారు. దీంతో విదేశాల నుంచి ఆయన్ని రప్పించేందుకు సిట్ అధికారులు కోర్టును ఆశ్రయించారు. ఆ క్రమంలో ప్రభాకర్ రావు సైతం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సుప్రీంకోర్టు కూడా ప్రభాకర్‌ను అరెస్ట్ చేయవద్దంటూ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. అందులో భాగంగా ప్రభుత్వానికి గడువు సైతం విధించింది. అయితే తమ విచారణలో ప్రభాకర్ రావు నోరు విప్పక పోవడంతో.. సుప్రీంకోర్టుకు వెళ్లాలనే భావనలో సిట్ అధికారులు ఉన్నట్లు- తెలుస్తుంది. ప్రభాకర్ రావు వద్ద నుంచి మరిన్ని వివరాలు రాబట్టాలనే కోణంలో సిట్ అధికారులు తమ వంతు ప్రయత్నం చేస్తున్నారు.

# ఆర్డినెన్స్ ఆమోదం పొందిన వెంటనే ఎన్నికల ప్రక్రియ చేపట్టాలి: ఆర్. కృష్ణయ్య



**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 15:** స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్‌ల అమలుపై ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్‌ను వెంటనే గవర్నర్ ఆమోదం పొంది కాలయాపనకు ఆస్కారం లేకుండా ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసి రిజర్వేషన్‌ల ఆర్డినెన్స్ అమలు, న్యాయపరమైన అంశాలపై మంగళవారం కాచిగూడలోని ఓ హెూటల్‌లో బిసి సంక్షేమ సంఘం, అడ్వకేట్ జెఎసి సంయుక్తంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రిజర్వేషన్ల పెంపుకు సంబంధించి పంచాయతీరాజ్ చట్టం -2018లోని సెక్షన్ 285(ఎ)లో పలు సవరణలు చేస్తూ ఫైలును రూపొందించారని, దాన్ని ఏక్షణమైనా గవర్నర్‌కు పంపే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారని, గవర్నర్ ఆమోదిస్తే వెంటనే ఆర్డినెన్స్ జారీ అవుతుందని కృష్ణయ్య తెలిపారు.

# ముగిసిన శుభాంశు రోదసీయాత్ర

(మొదటి పేజి తరువాయి)

మానవాళికి ఉపయోగపడే ప్రయోగాలు చేశారు. అనంతరం డ్రాగన్ క్యాప్స్‌లో కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాలలో మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు సురక్షితంగా దిగారు. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం-4 కమాండర్ పెగ్గీ విట్సన్ తెలిపారు. అంతరిక్ష పరిశోధన కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు. కాగా, భూమిపైకి చేరుకున్న ఈ వ్యోమగాయుల బృందాన్ని ఏడు రోజుల పాటు క్వారెంటైన్‌లో ఉంచనున్నట్లు స్పేస్ ఎక్స్ అధికారులు తెలిపారు. శుభాంశు శుక్లా బృందం భూమికి సురక్షితంగా చేరుకోవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్‌ఎస్‌ను సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన శుభాంశు.. పట్టుదల, అంకితభావం, సాహస చర్యల ద్వారా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎక్స్ వేదికగా కొనియాడారు. ఇది మన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌కు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పలు పరిశోధనలు చేపట్టిన యాక్సియం-4 మిషన్ బృందం.. స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ గ్రేస్ వ్యోమనౌకలో సోమవారం బయలుదేరింది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ-విస్నియెస్కీ, టిబర్ కపులు ఈ బృందంలో ఉన్న సంగతి తెలిసిందే. ఇకపోతే శుభాంశు శుక్లా తిరిగి భూమికి చేరుకోవడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఆయన తిరిగి భూమికి వచ్చిన సందర్భంగా స్వస్థలం లక్నోలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు.

# బల్క్ డ్రగ్స్‌రాజధానిగా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగామని సీఎం అన్నారు. శామీర్‌పేట జీనోమ్‌వ్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మంగళవారం ఐకార్ బయోలజిక్స్ కొత్త యూనిట్ కు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్ , బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయని నొక్కిచెప్పారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలదని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా మారనుందని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 3లక్షల 28 వేల కోట్లు పెట్టుబడులు సాధించామని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ- పడాలని, అధునాతన విధానాలను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే పదేళ్లలో తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని నొక్కిచెప్పారు. ఇందుకు జీనోమ్ వ్యాలీ పారిశ్రామికవేత్తల సహకారం ఉండాలని సీఎం కోరారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. జీనోమ్‌వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైందిగా గుర్తింపు పొందిదన్నారు. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ హైదరాబాద్‌లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

# విద్యార్థుల మరణాలకు రేవంత్ బాధ్యత వహించాలి: కేటీఆర్

### - ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్న కేటీఆర్ - రేవంత్ ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శ



**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 15:** రాష్ట్రంలో విద్యార్థుల ఫుడ్ పాయిజనింగ్ ఘటనలకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఈ ఘటనలకు, విద్యార్థుల మరణాలకు రేవంత్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఏడాది కాలంలో వేలాది మంది విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ తో అనారోగ్యం పాలయ్యారని, వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ కూడా ఆయన చేతిలోనే ఉన్నప్పటికీ ఇంతవరకు ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శించారు. కనీసం ఒక తండ్రిగానైనా రేవంత్ స్పందించాలని... పిల్లలు కలిగిన ఒక తండ్రిగా కోరుతున్నానని కేటీఆర్ అన్నారు. మీ పిల్లలకు విషం కలిపిన ఆహారాన్ని ప్రభుత్వం పెడితే మీరు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్షంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారని... తగిన సమయంలో తీర్పు ఇస్తారని చెప్పారు.

# ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కలిసిన ఏపీ సీఎం చంద్రబాబు

(మొదటి పేజి తరువాయి)

పోలవరం-బనకచెర్ల లింక్ ప్రాజెక్ట్ గురించి కూడా చర్చ జరిగింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా పోలవరం నుండి 200 టీఎంసీల వరద నీటిని కర్నూలు జిల్లాలోని బనకచెర్ల రెగ్యులేటర్‌కు మళ్లించి కరువు పీడిత రాయలసీమ ప్రాంతానికి ప్రయోజనం చేకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చంద్రబాబు తెలిపారు. గోదావరి నది మిగులు జలాలను ఉపయోగించు కోవడానికి ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న హక్కును చంద్రబాబు నొక్కి చెప్పారు. గోవా గవర్నర్‌గా సీనియర్ టీడీపీ నాయకుడు అశోక్ గజపతి రాజును నియమించినం దుకు ముఖ్యమంత్రి కేంద్రనికి ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సరస్వత్‌తో రాయలసీమ ప్రాంతంలో ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ పరిశ్రమల స్థాపనపై చర్చించారు. అలాగే, విశాఖపట్నం మరియు విజయవాడలలో మెట్రో ప్రాజెక్టులపై చర్చించడానికి ఢిల్లీ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ కుమార్‌తో కూడా సమావేశమయ్యారు.



# పార్టీ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**• ఝాన్సీ రెడ్డిపై దుష్ప్రచారం చేసే అర్హత తిరుపతి రెడ్డికి లేదు • పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేసిన ఏడుగురు బహిష్కరణ**



**తొలి అక్షరం/తొర్రూరు జులై 15:** కాంగ్రెస్ పార్టీలో నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర యువ నాయకులు నరేందర్ పవార్ లు అన్నారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వస్తున్న దుష్ప్రచారాలను ఖండిస్తున్నామని అన్నారు.పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం అమెరికాలో విలాసమైన జీవితాన్ని వదిలి సేవలందిస్తున్న ఝాన్సీ రెడ్డి పై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఝాన్సీ రెడ్డి ఎలాంటి ఒత్తిడి చేయలేదని అన్నారు.పార్టీ హద్దులు దాటితే ఎంతటి వారైనా పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు. అనేక సమావేశాలలో తిరుపతిరెడ్డి నా వారసుడని ఝాన్సీ రెడ్డి చెప్పిందని, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కాకుండా ఆయనను గుర్తించిందన్నారు. ఆమెపై దుష్ప్రచారం చేశాడని, ఝాన్సీ రెడ్డిని పాత,కొత్త అనడానికి,ప్రశ్నించే అర్హత తిరుపతి రెడ్డి లేదన్నారు. తిరుపతి రెడ్డి టీం సభ్యుల ఆటలు ఝాన్సీ రెడ్డి దగ్గర సాగవున్నారు.ఝాన్సీ రెడ్డి ద్వారా లబ్ధి పొందిన కొంతమంది ఆమెపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఝాన్సీ రెడ్డిని మోసం చేసేందుకే కొంతమంది కాంగ్రెస్ పార్టీలో వచ్చారని, ఝాన్సీ రెడ్డి పై తప్పుడు ప్రచారం చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊరుకోరని హెచ్చరించారు. **పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేసిన ఏడుగురు బహిష్కరణ** కాంగ్రెస్ పార్టీలో ఉండి వ్యతిరేక కార్యక్రమాలు చేసిన ఏడుగురిని కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరణ చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగు మల్లేష్ గౌడ్, చిట్టిమల్ల మహేష్, జాటోత్ బాలు నాయక్, ఎద్దు మహేష్, ధర్మారపు శ్రీనివాస్, వంశీకృష్ణ, లు కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కార్యక్రమాలు చేసినందుకు టిపిసిసి ఉపాధ్యక్షురాలు, నియోజకవర్గ ఇన్చార్జి జాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, రాయపర్తి, పెద్దవంగర మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ముద్దసాని సురేష్, మహిళా బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష,కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,రెంటాల గోవర్ధన్ రెడ్డి, రామచంద్రయ్య,అచ్చిరెడ్డి, చెవిటి సధాకర్, గుండాల నర్సయ్య ,ధరావత్ సోమన్న, వెంకటాచారి, దొంగరి శంకర్,రాజేష్ యాదవ్, సోమిరెడ్డి, అభిరాం, వెలుగు మహేశ్వరి,అనిత రాణి,మహేష్ యాదవ్, పరుశురాములు,నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# షాపులు వేయించి రిబ్బను కటింగ్ చేసింది మున్సిపాలిటీ వాళ్లే

**• మళ్లీ ప్రత్యామ్నాయం చూపకుండానే భారీ పోలీస్ బందోబస్తుతో మున్సిపాలిటీ షాపులను కూల్చింది మున్సిపాలిటీ వాళ్లే. • ఇదే నిర్వాకం ఇదే మున్సిపాలన అని అధికారులను నిలదీసిన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి. • షాప్ చిరు వ్యాపారస్తులతో కలిసి ఇందిరా సెంటర్లో సిపిఐ ఆందోళన. • నెల రోజుల్లో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన కమిషనర్.**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 15:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఇందిరా సెంటర్ లో ఉన్న 16 షాపులను నాడు బిఆర్ఎస్ చైర్మన్ వార్డు కౌన్సిలర్లు కలిసి మున్సిపాలిటీ నిధులతో నిర్మించి ఇచ్చిన షాపులను నేడు అదే మున్సిపాలిటీ వందల మంది పోలీస్ బందోబస్తుతో కూల్చడంపై సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో చిరు వ్యాపారస్తులతో కలిసి ఇందిరా సెంటర్లో సుమారు రెండు గంటలపాటు ఆందోళన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి పోలీసు అధికారులకు మరియు మున్సిపాలిటీ కమిషనర్ కు సమస్యను వివరించారు. నాడు పదేళ్ల పాలనలో నాటి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు కలిసి వారి యొక్క షాపులను మార్కెట్ ఏరియా నించని తొలగించి ప్రత్యామ్నాయంగా ఇక్కడ చూపించి మున్సిపాలిటీ నిధులతో వారే కట్టించి రిబ్బన్ కట్ చేశారని తెలిపారు మరి ఇప్పుడు ఇదే మున్సిపాలిటీ వారు పోలీస్ బందోబస్తుతో కూలగొట్టడం ఏందని సమస్యను వివరించారు. ఎన్నో ఏళ్లుగా చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న చిన్న బతుకులపై మున్సిపాలిటీ అధికారులు ఇలా చేయడం దారుణం అన్నారు మున్సిపాలిటీ కట్టించి ప్రత్యామ్నాయం చూపకుండా ఎలా కూలగొడతారని నిలదీశారు నాడు రిబ్బన్ కట్ చేసిన టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు చిరు వ్యాపారస్తులకు క్షమాపణలు చెప్పాలని అన్నారు. మున్సిపాలిటీకి అన్ని విధాల టాక్స్ లు కడుతున్న చిన్న బతుకులపై ఇలా ప్రతాపం చూపించడం సరికాదని వారికి వెంటనే ప్రత్యామ్నాయం చూపెట్టాలని పెద్ద ఎత్తున చిరు వ్యాపారస్తులతో కలిసి ఆందోళన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అధికారులు పోలీస్ అధికారులతో కలిసి ప్రత్యామ్నాయ స్థలాన్ని కూడా బి అజయ్ సారధి రెడ్డి ఆధ్వర్యంలో అధికారులకు చూపించడం జరిగింది అక్కడే నెల రోజుల్లో ఏర్పాటు చేపించి సమస్య పరిష్కారం చేస్తానని కమిషనర్ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించడం జరిగింది.ఈ ఆందోళనలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, కొండమీది రవి, బాధితులు కవిత, శ్రీధర్, యాకూబ్ పాషా, బోళ్ల భద్రయ్య, మోరే సత్తెమ్మ, ఎండి రహీం, ఎండి రఫీ, హుస్సేన్, హైమత్, మేక వెంకటేష్, నిదిగొండ సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 22న జిల్లా కేంద్రంలో పెన్షన్ దారుల సన్నాహక గర్జనను విజయవంతం చేయండి

**• ఎమ్మార్పీఎస్, విహెచ్పీఎస్, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా • జులై 22 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే పెన్షన్ దారుల సన్నాహక గర్జనను విజయవంతం చేయండి • ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ • విహెచ్పీఎస్ జిల్లా కార్యదర్శి లోడి ధనుంజయ్య గౌడ్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు(ఎం) మండలం సింగారం గ్రామంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి , చేయూత పెన్షన్ దారుల పోరాట సమితి సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం విహెచ్పీఎస్ నాయకులు జామ సుధాకర్ అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,విహెచ్పీఎస్ జిల్లా కార్యదర్శి లోడి ధనుంజయ్య గౌడ్ లు పాల్గొని మాట్లాడుతూ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులు వృద్దులు, వితంతువులు, వికలాంగులు, మరియు అన్ని రకాలైన ఆసరా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ జులై 22 న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించ తలపెట్టిన పెన్షన్ దారుల జిల్లా సన్నాహక గర్జనకు పెన్షన్ దారులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ తెలుగు రాష్ట్రాల్లో పెన్షన్ లు పెరగడం వికలాంగుల హక్కుల పోరాట సమితి,ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పోరాటాల ఫలితమే అని,వికలాంగులను ఇంటి వాళ్లే భారంగా భావించి దూరం పెట్టిన వారికి భరోసాగా నేను ఉంటా అని మంద కృష్ణ మాదిగ పెన్షన్ పెరగాలని పోరాటం చేసిన గొప్ప నేత అని, పెన్షన్ లను పెంచాలని ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మానవతా కోణంలో ఆసరా లేని వారికి అండగా నిలవాలని వారు అన్నారు.ఆగస్టు 13 గర్జన విజయవంతానికి సన్నహకంగా జులై 22 న యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగే జిల్లా సభకు వృద్దులు,వితంతులు,వికలాంగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రతి మానవతా వాది ఈ మానవీయ పోరాటానికి అండగా నిలవాలని వారు అన్నారు. నూతనంగా విహెచ్పీఎస్,వృద్ధుల,వితంతువుల చేయూత పెన్షన్ దారుల పోరాట సమితి నూతన కమిటీలు ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు,ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,విహెచ్పీఎస్ జిల్లా కార్యదర్శి లోడి ధనుంజయ్య గౌడ్,విహెచ్పీఎస్ చేయూత పెన్షన్ దారుల సంఘం నాయకులు జామ సుధాకర్,ఎంఎస్పీ నాయకులు మందుల లింగ స్వామి మాదిగ,ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మందుల కృష్ణ మాదిగ, బత్తుల స్వామి, కారుపోతుల నర్సింహ్మా,చాట్ల నారాయణ,మందుల రాజయ్య, వాకిటి మల్లా రెడ్డి,మందుల భిక్షపతి,ఎలకొండ పాండు రెడ్డి, మందుల మల్లయ్య,కొలను చంద్రా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా..

**- దైద రవీందర్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**తొలి అక్షరం/రామన్నపేట జులై 15:** రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పం రామేశ్వర్ ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించిన దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి.

## వెల్లంకి గ్రామాన్ని సందర్శించిన సెంటర్ ఫర్ గుడ్ గవర్నన్స్ బృందం




**తొలి అక్షరం/రామన్నపేట జులై 15:** రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామ పంచాయతీని కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన సెంటర్ ఫర్ గుడ్ గవర్నన్స్ అధికార బృందం మంగళవారం సందర్శించింది.వెల్లంకి గ్రామ పంచాయతీలో గల పల్లె ప్రకృతి వనం,డంపింగ్ యార్డు,శ్మశాన వాటిక, గ్రంధాలయం,ఇతర అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా గ్రామాన్ని సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడిఓ, ఏ.పి.ఓ, గ్రామ పంచాయతీ సెక్రటరీ, ఇతర అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఇన్చార్జి ఎంపిడిఓ వెంకటేశ్వర్లు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 15:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఇన్చార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పింతు భీమ్ ను నిర్మించుకొని మట్టి నింపితే ఒక లక్ష వరకు లబ్ధిదారుల అకౌంట్లో పడుతుందని తెలిపారు. ప్రతి శు క్రవారం పింతు భీమ్ లెవెల్ నిర్మించుకున్న లబ్ధిదారులకు గ్రామపంచాయతీ కార్యదర్శి క్యాప్చర్ చేయడం జరుగుతుంది. సోమవారం రోజు ఏఈ క్యాప్చర్ చేస్తే ఒక లక్ష రూపాయలు అకౌంట్ లో పడతాయని తెలియజేయడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.

## సుధీర్‌ను సన్మానించిన పుట్ట మల్లేష్ గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,జూలై 14 :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలో ఇటీవల జరిగిన కుమ్మరి సంఘం మండల ఎన్నికల్లో ఏకగ్రీవంగా మండల కన్వీనర్గా ఎన్నికైన బీ ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సాయి గూడెం గ్రామానికి చెందిన గంగాదారి సుధీర్ కుమార్ ను బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు శాలువతో ఘనంగా సుధీర్ కుమార్ ను సత్కరించి, పార్టీ నాయకులు అభినందించారు. మంగళవారం ఈ సందర్భంగా పుట్ట మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా, సామాజిక కార్యకర్తగా సుధీర్ చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీలో కష్టపడే వారికి సముచిత స్థానం లభించడం ఖాయమన్నారు.

## భారత రాష్ట్ర సమితి నెక్కొండ పట్టణ అధ్యక్షులు కొనిజేటి బిక్షపతి పుట్టినరోజు వేడుకలు

● పిఎస్ఎస్ చైర్మన్ మారం రాము, కొమ్ము రమేష్ యాదవ్



తొలి అక్షరం/నెక్కొండ జూలై 15: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి నెక్కొండ పట్టణ అధ్యక్షులు కొనిజేటి బిక్షపతి , జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, మరియు కొమ్ము రమేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు కొనిజేటి బిక్షపతి, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి యాకయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈదునూరి వెంకన్న, కారింగుల సురేష్, దాసరి శ్రీనివాస్, ఈదునూరి శ్రీనాథ్, డాక్టర్ ఈదునూరి రాఘవులు, డోలి రవి, పలుసం ముత్తయ్య, దుగ్గి వెంకట్ రెడ్డి, మహమ్మద్ మదర్, కొయ్యడి శ్రీనివాస్, పాకలపాటి రవిబాబు, అడ్వకేట్ పోలిశెట్టి చరణ్, కందిక రాజు, కందిక అశోక్, ఆకులపెల్లి నరేష్, ఉల్లేరావు ప్రభాకర్, కొంకాల కుమార్, వీరగోని రమేష్, మహమ్మద్ జహీర్, అంబాల రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్‌తో సమస్యలను సత్వరం పరిష్కారం చేయవచ్చు

● షాద్ నగర్, కొత్తూర్ మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధిపై అధికారులు, స్థానిక నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్



తొలి అక్షరం/షాద్ నగర్, జులై 15: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో షాద్ నగర్ మున్సిపాలిటీ, కొత్తూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధిపై మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులతో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్ నగర్, కొత్తూర్ మున్సిపాలిటీ ని సుందరమైన, అభివృద్ధి చెందిన పట్టణాలుగా తీర్చిదిద్దేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అంశాల వారీగా చర్చించారు. మున్సిపాలిటీ పరిధిలో వ్యర్థల సేకరణ, నిర్వహణ పకడ్బంది చేయాలని అన్నారు. మున్సిపాలిటీలో ఎక్కడా విద్యుత్ సమస్యలు లేకుండా విద్యుత్ నిర్వహణ ఉండాలని అన్నారు. షాద్ నగర్ కొత్తూర్ పట్టణంలో అనువైన స్థలాలలో పార్కులు అభివృద్ధి చేయాలని సూచించారు. పట్టణంలో ప్రధాన కూడళ్లను సుందరికణ చేయాలని, అలాగే ప్రధాన రహదారులను వెడల్పు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూమి కబ్జా చేసే ఎవరినైనా, చివరికి నా చుట్టమైనా సరే, కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. పట్టణాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. కావున మాస్టర్ ప్లాన్ తప్పకుండా తయారు చేయాల్సిన అవసరమును వివరించారు. డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్ వివరాలు, స్ట్రీట్ లైట్ వివరాలు క్లుప్తంగా వచ్చేటట్లు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని కోరారు. అధికారులు బదిలీ అయిన కానీ మాస్టర్ ప్లాన్ ఉంటే కొత్తగా వచ్చే ఉద్యోగులు త్వరగా మున్సిపాలిటీ స్వరూపాన్ని తెలుసుకొని సత్వరంగా సమస్యలను పరిష్కరించడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయని, దొంగ పట్టాలు సృష్టించి ప్రభుత్వ భూములు కబ్జా చేశారని, వాటిని గుర్తించి రికవరీ చేయాలని, అవసరమైతే వారిపై కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు. షాద్ నగర్ , కొత్తూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన పనులకు సంబందించిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రవ్వ అనసూయ భౌతిక దేహానికి నివాళులర్పించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



తొలి అక్షరం/రామన్నపేట జులై 15: రామన్నపేటలోని వెల్లంకి గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ రవ్వ అనసూయ ఆకస్మికంగా మరణించగా వారి భౌతికకాయాన్ని నకిరేకల్ మాజీ శాసనస భ్యులుచిరుమర్తిసందర్శించిపూలమాల వేసి నివాళులర్పించారు.

## జమాండ్లపల్లి పాఠశాలలో ఏకరూప టీ షర్ట్స్, టై బెల్ట్ లు పంపిణీ




తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 15: తెలుగు సమితి అఫ్ నేబ్రాస్కా, స్ఫూర్తి ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ పుల్యాల జైపాల్ రెడ్డి సహకారం తో మహబూబాబాద్ మండలం జమాండ్లపల్లి ప్రాథమిక పాఠశాల నందు ఏకరూప టీ షర్ట్స్, టై బెల్ట్ పంపిణీ 100 మంది విద్యార్థులకు 30000 రూపాయలు విలువైనవి పంపిణీ చేయడం జరిగింది. మహబూబాబాద్ మండల విద్యాశాఖ అధికారి యస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులపై చూపించే ఔదార్యానికి కృతజ్ఞతలు తెలపడం జరిగినది. ఉపాధ్యాయలు, విద్యార్థులలో అభ్యసన సామర్థ్యలు పెంచే విదముగా కృషి చేయాలన్నరు. స్ఫూర్తి ఎడ్యుకేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల తల్లితండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద పిల్లలకు సహకారం అందుంచుటకు సంస్థ పని చేస్తుంది అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు బుధవారము, శనివారము వేసుకునే విధంగా ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ప్రవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాల ఉండే విధంగా ఏకరూప టీ షర్ట్స్, టై బెల్ట్ లు అందివ్వడం జరగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.ప్రభావతి దేవి అధ్యక్షత వహించారు. ఈ కార్య క్రమములో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్ వెంకటేశ్వర్లు, స్ఫూర్తి ఎడ్యుకేషన్ కోశాధికారి ఆకుల శ్రీకాంత్, ధాత పుల్యాల జయపాల్ రెడ్డి, వీరిశెట్టి వినోద్, ఉపాధ్యాయులు శేఖర్, తాతారావు, విజయ్, వీణ, మహేందర్,మానస, తదితరులు పాలుగోన్నారు.

## వ్యవసాయ మార్కెట్లో వ్యాపారుల సిండికేట్‌పై విచారణ చేయాలి

తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 15: మహబూబాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో వ్యాపారులు సిండికేట్ గా మారి రైతులను మోసంపై చేస్తున్న వ్యాపారులపై సమగ్ర విచారణ చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి ఒక ప్రకటనలో కోరారు. సోమవారం రోజున సిండికేట్ అయిన కొనుగోలుదారులు ఎవరూ రాకుండా ఓకే వ్యాపారి ఉన్న ధరలు తగ్గించి కొనుగోలు చేస్తే వ్యవసాయ అధికారులు నిమ్మక నేరెత్తినట్టుగా ఉన్నారని రవి ఆ ప్రకటనలో తెలిపారు. ఈ నామ్ నిబంధనల ప్రకారం ఓకే టెండర్దారుడు ముందుకొచ్చినప్పుడు ఆ టెండర్ను తిరస్కరించాలని ఉన్న నియమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు ఎందుకు అనుమతిని ఇచ్చారని రవి అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మార్కెట్ కమిటీ వ్యాపారుల కోసం ఉన్న నిబంధనలను ఎందుకు విస్మరించారని ఆ ప్రకటనలో ప్రశ్నించారు. పైగా మార్కెట్ శాఖ కొనుగోలుదారులకు మార్కెట్ ఉందనే సమాచారం లేక ఎవరు రాలేదు అని జవాబు ఇవ్వటంపై అనేక అనుమానాలు కలుగుతున్నాయి. ఆరుగాలం కష్టపడ్డ రైతు తన పంటను అమ్ముకోవటానికి మార్కెట్ కి వస్తే ఇలా ధర తగ్గించి రైతాంగాన్ని తక్కువ ధరకు పంటను అమ్ముకునేటట్టుగా పరిస్థితులను సృష్టించటం సరికాదు. దీనిపై జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు జోక్యం చేసుకొని సమగ్ర విచారణ జరపాలని లేదంటే ఆందోళన చేయక తప్పదని రవి ఆ ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులకు ఐడి కార్డులు, బెల్టులు పంపిణీ



తొలి అక్షరం/నరసింహుల పేట జూలై 15: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నర్సింహులపేటలో విద్యార్థులకు ఐడి కార్డ్ బెల్ట్ మరియు నోట్ బుక్స్ పంపిణీ చేసినట్లుపాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం శ్వేత, ఏ శ్రీనివాసు, బి. యాకన్నా, వి జగన్, బి కృష్ణ, బి యాకసాయిలు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులుపాల్గొన్నారు

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ సభ

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 15: హైదరాబాద్లో మంగళవారం రోజు ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర బీసీపీఏఫ్ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం చట్టం ద్వారా రిజర్వేషన్స్ కల్పించాలని డిమాండ్ చేస్తూ సభలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 15: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు గ్రామంలో మంగళవారం రోజున పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి. ఇటీవల అకాల మరణం చెందిన తుడుం శ్రీను మరియు జుట్టు రాములులా కుటుంబాలని పరామర్శించి హార్దిక సహాయం అందజేశారు. దర్శనం రమేష్ చెయ్యి ప్రమాదవశాత్తు మెషిన్లో పడి గాయపడగా వారిని పరామర్శించి హార్దిక సహాయం అందజేశారు. గుండ్లపల్లి శంకర్ తాడిచెట్టు పైనుండి పడి గాయపడగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 15:యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డు 13,వ వార్డు వెంకటరమణ కాలనీలోవ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతుల మీదుగా సిసి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, బత్తుల విప్లవ్, మోగుదాల రమేష్, వర్కాల కుమార్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ బొడిగె బాలకృష్ణ, అంతటి బాలరాజ్, సంధగల్ల సతీష్,పాక చిరంజీవి, మాజీ సర్పంచ్ బొంగు జంగయ్య, తూర్పునూరు రవి గౌడ్, ఆంజనేయులు చారి, గోపాల్, గోవింద్, వెంకటేశం,బాబు,రమేష్ గంగారం,నాగేష్ మల్లేష్, శీను తదితరులు పాల్గొన్నారు.

## పాత కళాకారుడు పోయి కొత్త కళాకారుడు వచ్చాడు...



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 15: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మంగళవారం రోజున గాంధీభవన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీలో పాత కళాకారులు పోయి కొత్త కళాకారుడు వచ్చాడు. రాంచందర్ రావు మాటల్లో సబ్జెక్ట్ లేదు.రాంచందర్ రావుకు మతి మరుపు ఉన్నట్లు ఉంది. గత పదేళ్ల తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దుతున్నారు. మోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రేషన్ కార్డులలో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఫోటో ఎందుకు పెట్టలేదు.త్రిబుల్ ఆర్ , మెట్రో ఫేజ్ 2 దగ్గర మోడీ ఫోటో లు పెడతాం. బ్రిటీష్ హాయాంలోనే కొందరు మైనారిటీ ముస్లింలను బీసీలలో చేర్చారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో కూడా మైనారిటీ ముస్లింలు బీసీలలోనే ఉన్నారు. రాంచందర్ రావు విషయపరిజ్ఞానం పెంచుకుంటే మంచిది. గత పదేళ్ళలో ఏరోజైనా తుంగతుర్తి అభివృద్ధి గురించి జగదీష్ రెడ్డి మాట్లాడినాడా!గంజి లేని జగదీష్ రెడ్డి బెంజ్ లో ఎలా తిరుగుతున్నాడు అని అన్నారు.

## కే.జే.కే.ఎస్ మండల అధ్యక్షులు బిక్షపతి గౌడ్‌ని పరామర్శించిన (మోకుదెబ్బ) జిల్లా అధ్యక్షులు గుల్లపల్లి వెంకటేష్ గౌడ్



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 15: యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొడిగె బిక్షపతి గౌడ్ ఇటీవలా అనారోగ్యం కారణంగా ముత్తిరెడ్డిగూడెంలోని వారి నివాసంలో డాక్టర్ల సలహా మేరకు బెడ్ రెస్ట్ లో ఉన్నారు. మంగళవారం వారిని మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గుల్లపల్లి వెంకటేష్ గౌడ్ ని పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది. ఆయనతో పాటు మోకుదెబ్బ నాయకులు దూడల సిద్దయ్య గౌడ్, దూడల వీరస్వామి గౌడ్, మొరిగాడి ఉప్పలయ్య గౌడ్, దూడల లక్ష్మణ్ గౌడ్, దూడల రాజశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డికి మెమోరాండం



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 15: యాదాద్రి భువనగిరి జిల్లాలోని గురుకులాలు, కస్తూర్బా గాంధీ, సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు మెరుగైన భోజనం, మెరుగైన సౌకర్యాలు కల్పించి విద్యార్థుల సంఖ్యా కనుగుణంగా సిబ్బందిని కేటాయించాలని తూప్రాన్ పేట గురుకులంలో మృతి చెందిన బాలిక కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డికి మెమోరాండం అందించి కోరడం జరిగిందని తెలిపారు.

## ఉచిత న్యాయం గురించి అవగాహన కార్యక్రమం

**- జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 15:** యాదాద్రి- భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని రైతు వేదిక వ్యవసాయ న్యాయ సహాయా కేంద్రంనకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ కు వచ్చిన 12 మంది రైతులకు పారా లీగల్ వాలంటీర్ కానుగంటి శ్రీశైలం మాట్లాడుతు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, మండల న్యాయ సేవ సంస్థ ఆద్వర్యంలో ఉచిత న్యాయం గురించి తెలియాలి అనే ఉద్దేశంతో ఈదేశ వ్యాప్తంగా సమాచార హక్కుచట్టం భవన నిర్మాణ కార్మికులు చట్టం బాల్య వివాహాల చట్టం బాలకార్మికుల చట్టం మహిళా చట్టాలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు సిల్వేరు శ్రీను,ఆవుల లక్ష్మమ్మ,నన్నురి రేణుక,గురుజాల కీర్తీ రెడ్డి, మంద మల్లయ్య, వేముల పెద్ద సాములు, గుమ్మల మల్లారెడ్డి, నకీరేకంటే ఉపేందర్, అశ్వినీ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తూ నీట మునిగి వ్యక్తి మృతి...

**తొలి అక్షరం/పాపన్నపేట జులై 15:** ప్రమాదవశాత్తూ నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధి గాజుల గూడెంలో మంగళవారం చోటు చేసుకుంది.ఏఎస్సై తుక్కయ్య కథనం మేరకు వివరాలు...గ్రామానికి చెందిన చాకలి శివయ్య(45) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మంగళవారం గ్రామ శివారులో ఉన్న మంజీరానదిలో చేపలు పట్టడానికి కొడుకు కళ్యాణ్ తో పాటు గ్రామస్థులతో కలిసి చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తూ కాలు జారి నీట మునిపోయాడు.అక్కడే ఉన్న వారు గమనించి నీటిలో నుండి వెలికి తీసి కొన ఊపిరితో ఉన్న అతన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు.మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

## ఎన్సిసిలో చేరి దేశ సేవలో భాగం కావాలి....

**- సుబేదార్ బిక్రమ్ సింగ్...**



**తొలి అక్షరం/పాపన్నపేట, జూలై 15:** విద్యార్థులు ఎన్సిసి లో చేరి దేశ సేవ లో భాగం కావాలని ఆర్మీ సుబేదార్ బిక్రమ్ సింగ్, హవల్దార్ అమిత్ సైని సూచించారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాల గ్రౌండ్లో ఎన్సిసి క్యాడేట్ల ఎంపిక కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్సిసి ఇన్చార్జిలు ప్రవీణ్ కుమార్, శ్రావణ్ లతో కలిసి ఎన్సిసి క్యాడేట్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వివిధ పోటీలను నిర్వహించి 47 మంది విద్యార్థులను ఎన్సిసిలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మహేశ్వర్ ఉపాధ్యాయులు అంజా గౌడ్, రియాజ్, పిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## రుద్రవరం మేజర్ పంచాయతీ ఈవో సుబ్బారావు సస్పెండ్



**తొలి అక్షరం/రుద్రవరం,15:** రుద్రవరం మేజర్ పంచాయతీ ఈవో సుబ్బారావును ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సంబంధించి న నిధులు దుర్వినియోగము తదితర అభియోగాలపై ఉన్నతాధికారులు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. ఆయన స్థానంలో రుద్రవరం మూడవ సచివాలయం పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున రెడ్డి కి ఇన్చార్జి బాధ్యతలు అప్పగించి రికార్డులు అందజేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

# ప్రాణం తీసిన వివాహేతర సంబంధం

- **భర్తను హత్య చేయించి... రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే యత్నం**
- **తమ్ముడు, మరొకరితో కలిసి ఘాతుకం**
- **కారు అద్దెకు తెచ్చిన భార్య సన్నిహితుడు**










**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 15:** యాదాద్రిభువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలో ఘటన మరొకరితో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడన్న కోపంతో తమ్ముడు, తన సన్నిహితుడితో కలిసి భర్తను ఓ భార్య హత్య చేయించింది. ఆదివారం అర్ధరాత్రి యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో ఈ సంఘటన జరిగింది.ఎస్సై నాగుల ఉపేందర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన వస్తువుల స్వామి(38)కి మోత్కూరు మండలం దాచారం గ్రామానికి చెందిన స్వాతితో వివాహంకాగా, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. స్వామి భువనగిరి పట్టణంలోని ఓ ట్రాక్టర్ షోరూంలో మేనేజర్గా పనిచేస్తున్నాడు. తన స్నేహితుడు వీరబాబుతో కలిసి భువనగిరిలో పనులు ముగించుకుని ఆదివారం అర్ధరాత్రి స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. రాయగిరి-మోత్కూరు ప్రధాన రహదారి కాటేపల్లిలోని బ్రిడ్జి దాటగానే వెనుకనుంచి వేగంగా వచ్చిన ఓ కారు ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టి 50మీటర్ల దూరం ఈడ్చుకువెళ్లింది. దీంతో వస్తువుల స్వామి అక్కడికక్కడే మృతిచెందగా, వీరబాబుకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమివ్వగా, మెరుగైన చికిత్స నిమిత్తం వీరబాబును హైదరాబాద్ లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదుతో వెలుగులోకి హత్యోదంతం. ఈ ప్రమాదంపై తమకు అనుమానం ఉందని, స్వామిని భార్య తరుపువారే హత్య చేసి ఉంటారని స్వామి కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు స్వామి భార్య స్వాతి, బావమరిది మహేష్ లను అదుపులోకి తీసుకుని విచారించగా, అసలు విషయం బయటపడింది. మహేష్ భార్యతో స్వామికి వివాహేతర సంబంధం ఉండటంతో ఇరు కుటుంబాల మధ్య కొంతకాలంగా వివాదం నడుస్తోంది. దీంతో భర్త స్వామిని అడ్డు తొలగించుకునేందుకు తమ్ముడు మహేష్, తనతో సన్నిహితంగా ఉండే యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం పల్లెపహాడ్కు చెందిన సాయికుమార్తో కలిసి ప్రణాళిక రూపొందించింది. సాయికుమార్ ఓ కారు అద్దెకు తీసుకువచ్చి స్నేహితుడితో కలిసి కారు నడుపుకుంటూ స్వామి ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొట్టాడు. అక్కడే ఉన్న మామిడి తోటలో కారును వదిలేసి పరారయ్యారు. పథకం ప్రకారం సాయికుమార్ అతని స్నేహితుడితో కారులో వచ్చి స్వామి ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టి హత్యకు పాల్పడ్డారని, రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడని చిత్రీకరించడానికి ప్రయత్నించారని ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. స్వామి బాబాయి అయిలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ ఘటనలో స్వాతి (ఏ1), మహేష్ (ఏ2)లను పోలీసులు అదుపులోకి తీసుకోగా, వాహనం నడిపిన, వాహనంలో ఉన్న మరొకరిని అదుపులోకి తీసుకోవాల్సి ఉంది.

## రైల్వే స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఆలేరు పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు రైల్వేస్టేషన్లో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు డ్రగ్స్,గంజాయిపై ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో ఆలేరు పోలీసులు,ఎక్సైజ్ పోలీసులు బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలేరు సిఐ కొండలరావు, ఎక్సైజ్ సిఐ దీపిక లు మాట్లాడుతూ ఆలేరు రైల్వే స్టేషన్లో డ్రగ్స్, గంజాయిపై పోలీసులు కొన్ని బృందాలుగా ఏర్పడి వరంగల్ నుండి సికింద్రాబాద్ వెళ్ళే రైళ్లు ఆలేరు రైల్వే స్టేషన్లో ఆగిన ఈస్ట్ కోస్ట్, వరంగల్ ప్యాసింజర్ రైళ్లలో తనిఖీలు నిర్వహించామని ఈ తనిఖీల్లో ఎటువంటి డ్రగ్స్, గంజాయి లభించలేదని తెలిపారు.ఈ మధ్యకాలంలో యువత డ్రగ్స్,గంజాయిలకు బానిసలతున్నారని మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా యువత చదువులపై దృష్టి సారించాలని కోరారు. ఇలా ఆకస్మిక తనిఖీలు చేయడం ద్వారా రైళ్లలో డ్రగ్స్ గంజాయి సప్లై చేసేవారు భయంతో సప్లై చేయడం మానేస్తారని అన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానంగా కనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు.ఈ తనిఖీలలో పోలీస్ ఎస్ ఐ లు,సిబ్బంది,ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక మాఫియాను ఆపాలని పలు గ్రామాల రైతులు తహసీల్దార్ ఆఫీసు ముందు ధర్నా





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 15:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం తహశీల్దారు అఫీసు ముందు "వాల్టా చట్టము 2004"- ఉల్లంగిస్తున్నధాని పైన, భూగర్భ జలాలు తగ్గి పంట చెలు ఎండిపోవడము రైతులు దుఃఖంతో తన బాధ వెళ్లబోసుకున్నారు."రైతులు ధర్నా"-ఇసుక మాఫియాను ఆపాలాని ",ధర్మారెడ్డి గూడెం, కమటంగూడెం,రఘునాథపురం, నగరం,వెంకటాపురం గ్రామాల రైతులు తహశీల్దారు ఆఫీసు ముందు భారీగా వచ్చి ధర్నాలో పాలుగొన్నారు. రైతులు "ఇందిరమ్మ ఇల్లుకి"- వాల్టా అక్ట్ 2004 చట్టానికి అమలుకి అనుకూలంగా" కొన్ని శరతులతో నిబంధనలు పాటిస్తూ, ఇసుక రవాణా చేయుటకు రెవెన్యూ, గ్రామ కార్యదర్శి,పోలీసు అధికారుల సమక్షంలో "చెక్ డ్యాంకి"- ఇరుప్రక్కల పైనా కింధా, నష్టము జరుగకుండా "300-మీటర్లు ధూరంలో" తీస్కోవాలనీ, ట్రాక్టర్లుకు-బ్యానర్లు కట్టుకోవాలనీ, ఉదయం 10:30 గం,,నుండి సాయంత్రం 4:30 వరకు మాత్రమే "ఇసుక అనుమతి-ఇస్తామని తహసీల్దార్ తేలుపారు.అప్పుడు గానీ శాంతించిన రైతులు ధర్నాను విరమించి తహసీల్దార్, యాదగిరిగుట్ట మున్సిపల్ అధికారికి,పోలీసు అధికార్లకు,సంబందిత అదికారులకు సంబంధంచి వినతి పత్రములు ఇచ్చినారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా అమలు చేయాలి

- **మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్**
- **ఇందిరాపార్క్ బీసీ ధర్నాకు భారీగా తరలి వెళ్లిన నియోజకవర్గ బీఆర్ఎస్ బీసీ నేతలు**




**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 15:** రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా పూర్తి స్థాయిలో అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర రాజధాని ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన మహాధర్నకు నియోజకవర్గంలోని బీసీ బీఆర్ఎస్ నేతలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ పేరుతో బీసీలలో మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. గతంలో చాలా బిల్లులు అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పటికీ అవి అమలు కాలేదని, ఏ బిల్లు కైనా రాజ్యాంగపరమైన ఆమోదం లభించినప్పుడే అమల్లోకి వస్తుందనే విషయాన్ని బీసీలు గ్రహించాలని కోరారు. ఇటీవల కాలంలో బీసీల రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ నేతలు అర్థం లేని ప్రకటనలు చేస్తూ బీసీలను గందరగోళానికి గురి చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాజ్యాంగబద్ధంగా బీసీ రిజర్వేషన్లను అమలు చేసి తగిన న్యాయం చేయాలని కోరారు.



## పూర్వ విద్యార్థుల విద్యాలయానికి గుర్తింపు

- **జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ వెలిజర్ల**
- **2004/2005,బ్యాచ్ తాము చదువుకున్న స్కూల్‌కీ మా గుర్తింపు ఫ్యాన్స్**




**తొలి అక్షరం/ఫరూక్ నగర్, జులై 15:** రంగా రెడీ జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండల్ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ లో2004,2005, పదవ తరగతి చదువు కున్న పూర్వ విద్యార్థుల జ్ఞాపకార్థంగా పది ఫ్యాన్సు అందజేతా ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు మాట్లాడుతూ మేము చదువుకున్న క్రమంలో పాఠశాలకు సంబంధించిన వ్యసతులు సరిగా లేవని చాలా బాధపడే వాళ్ళమని మేము చదువుకునే కాలంలో వసతులు సరిగ్గా లేకపోవడం వల్లే మేము తక్కువ చదువుతో చాలా బాధపడుతున్నాము ఇప్పుడున్న విద్యా వ్యవస్థలో ప్రభుత్వం అన్ని రంగాలుగా విద్యార్థులకు సరైన సదుపాయాలు అందజేస్తున్నారు ఇలాంటి సమయంలోనే విద్యార్థులు విద్యా పై దృష్టి పెట్టి చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి తల్లిదండ్రులకు గురువులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి ఉన్నతమైన చదువులు చదవాలని విద్యావంతుడైతేనే విలువ ఉంటుందని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.

## ఆధునిక యుగపు ఆరోగ్య సంక్షోభం

# ఇడియట్ సిండ్రోమ్

- పారంపర్య ఆయుర్వేద వైద్యులు
- రామడుగు వీరభద్రా చారీ

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై15:** నేటి ఆధునిక అంతర్జాలం గురించి తెలియని వారు లేరంటే అతిశయోక్తి కాదేమో వయసుతో గానీ, లింగంతో గానీ, తర తమ బేధాలేమీ లేకుండా మానవ జీవితాలతో ఇది పెనవేసుకు పోయింది. అంతర్జాలం అనేకమైన ఆవిష్కరణలు తెచ్చింది. ఒకప్పుడు ఏ పని కావాలన్నా క్యూలో గంటలకొద్దీ నిలబడి పనిచేసుకు రావాల్సి వచ్చేది. కానీ ప్రస్తుత కాలంలో చేతిలో మొబైల్ ఉండి దాంట్లో రీఛార్జి,అంతర్జాలం (ఇంటర్నెట్) సదుపాయం ఉంటే చాలు ఇంట్లో ఉండి మన పనులు చేసుకుంటూనే కావలసిన సదుపాయాలు పొందవచ్చు. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ ప్రపంచం ఓ కుగ్రామమైపోయింది. మానవుడి మేధస్సుతో ఆవిష్కరించబడిన ఈ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం చివరికి ఆ మానవుడి శరీరానికి గానీ, మెదడుకు గానీ పనిలేకుండా చేస్తోందనడం కాదనలేని సత్యం. **సామాజిక మాధ్యమాల పాత్ర:** ద్వంద్వ ప్రయోజనాలు మనకు అత్యంత చేరువయ్యి "నీవులేక నేను లేను" అన్న చందంగా సామాజిక మాధ్యమాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఎలాంటి సందేహానికైనా సెకన్ల వ్యవధిలోనే జవాబు దొరుకుతుంది. అదే సమయంలో దొరికిన ప్రతీ జవాబు విశ్వసనీయమైనదని గానీ, నాణ్యమైనదిగా గానీ రూఢిగా చెప్పలేము. ప్రాథమిక అవగాహన కొరకైతే కొంతవరకు ఫరవాలేదు. కానీ వాటినే ప్రామాణికంగా తీసుకుని నిజమైన ప్రమాణాలు, శాస్త్రీయమైన రుజువులు కలిగిన వాటిని కోల్పోయే పరిస్థితి ఏర్పడి అయోమయంలోకి నెడుతోంది. మనకొచ్చే ప్రతీ సందేహానికీ సమాధానం ఆన్‌లైన్/ఆఫ్‌లైన్‌లో లభ్యమవుతోంది. ఈ సదుపాయం ద్వారా మనందరం ఏదో ఒక సందేహాన్ని నివృత్తి చేసుకుంటూనే ఉన్నాము, ఇది కూడా కాదనలేని సత్యం. ఈ ఆన్‌లైన్ ద్వారా మనకు లభించిన సమాచారం సత్యాసత్యాలు, శాస్త్రీయత, అశాస్త్రీయతలు ఎంతవరకు ఉందన్నది మన విజ్ఞతపైనే ఆధారపడి ఉంటుంది. **ప్రతి దానినీ తనిఖీ చేసుకునే వ్యసనం:** మెదడు సామర్థ్యం,డిజిటల్ ఆధారితం మానవ మెదడు నూట ఏభై సంవత్సరాలు నిక్షేపంలా పనిచేస్తుందని, ఈ మెదడు రెండు లక్షల కంప్యూటర్ పరిభాషలో(గిగా బైట్స్) మెమొరీ సామర్థ్యం కలిగి ఉందని మనం తెలుసుకుని తీరాల్సిన ప్రాథమిక సమాచారం.మన మొబైల్ ఫోన్ అరవై నాలుగు జీబీ, నూట ఇరవై ఎనిమిది జీబీ నిల్వ సామర్థ్యానికే మన స్టేటస్ సింబల్‌గా చెప్పుకుని మురిసిపోతుంటాము. కానీ మన మెదడు మెమొరీ జీబీతో పోల్చుకుంటే మొబైల్, కంప్యూటర్, ట్యాబ్ తదితర పరికరాల మెమొరీ ఎక్కడో కనిష్ట స్థాయిలో ఉంటుంది. మన మెదడు మెమొరీ జీబీని మనం కనీస స్థాయిలోనైనా వినియోగిస్తున్నామా? అనేది కనీసం ఊహించడం కష్టమే.మానవ ఆధునిక జీవనం మెదడుకు పని చెప్పడం ఏనాడో మానేసింది.ప్రతీ చిన్న జవాబుకూ మొబైల్ ఫోన్, క్యాలిక్యులేటర్, కంప్యూటర్ వంటి పరికరాలపై ఆధారపడుతున్నాము. ఒకప్పుడు ఎక్కాలనూ, కూడికలనూ, తీసివేతలనూ, భాగహారాలనూ, హెచ్చవేతలనూ అలవోకగా నిద్రలో లేపి అడిగినా కంఠతా అప్పజెప్పే వాళ్ళం. అవన్నీ నాలుక చివర నాట్యం చేసేవి. కానీ ప్రస్తుతం మన మెదడును ఉపయోగించి జవాబులను కనుక్కోవడం ఏనాడో మానేశాము.పిల్లలనుండి పెద్దలవరకు మొబైల్ ఫోను ఓ వ్యసనంగా మారింది. చిన్నపిల్లలు అల్లరి చేస్తే చాలు తల్లిదండ్రుల పనులకు అంతరాయం కలగకుండా మొబైల్ ఫోన్ చేతిలో పెట్టేసి తమతమ పనులలో మునిగిపోతున్నారు. ఈ మొబైల్ ఫోన్ అస్తమానమూ వాడడంవల్ల శారీరక, మానసిక ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి. మొబైల్ ఫోన్‌లు అవి విడుదలచేసే అధిక అణుధార్మికత వలన అనారోగ్యాల బారిన పడ్డడం మనం నిత్యం చూస్తూనే ఉన్నాము. **"ఇడియట్ సింద్రోమ్" అంటే ఏమిటి?** తన ఆరోగ్యంపై ఆందోళనతో అనవసరంగా పదేపదే ఆన్‌లైన్‌లో శోధించడాన్నే ఇడియట్ సింద్రోమ్ గా చెప్పవచ్చు. ఇంటర్నెట్ డేరీవైడ్ ఇన్ఫర్మేషన్ ఆబ్స్ట్రక్షన్ ట్రీట్మెంట్ (ఇడియట్), దీనినే వైద్య పరిభాషలో సైబర్ కాంద్రియా అనికూడా అంటారు. ఈ మధ్య చాలామంది తమకున్న లక్షణాల ఆధారంగా ఆన్‌లైన్‌లోనో, సామాజిక మాధ్యమాలలోనో శోధించి తమకున్న జబ్బేంటో తమకు తామే నిర్ధారించుకుని, వైద్య నిపుణుడిని సంప్రదించకుండానే చికిత్స చేసుకుంటున్నారు.అంతర్జాలంలో వివిధ రకాల రోగాలకు సంబంధించిన సమాచారం పుష్కలంగా దొరుకుతోంది. అయితే వీటిలో ప్రామాణికత, శాస్త్రీయత కలిగినవి అపారంగానే ఉన్నాయి. అదే సమయంలో ఎలాంటి ప్రామాణికత గానీ, శాస్త్రీయత గానీ లేనివి కూడా వచ్చి చేరుతున్నాయి. పూర్తి వివరాలు సమగ్రంగా అందుబాటులో ఉండకపోవచ్చు. "ఇడియట్ సింద్రోమ్" తో బాధపడే రోగులు ప్రామాణికత గానీ, శాస్త్రీయత గానీ లేని అసమగ్ర సమాచారంపై ఆధారపడి తప్పుడు నిర్ణయానికి వచ్చి లేని సమస్యకు చికిత్స చేసుకోవడమో, లేక నిజంగా ఆందోళన చెందాల్సిన రోగం ఉన్నా గుర్తించలేకపోవడమో వంటి దుష్ఫలితాల బారిన పడేవారు రోజురోజుకూ పెరిగిపోతున్నారు. **ఆన్‌లైన్ సమాచారం దుష్ప్రభావాలు:ఉదాహరణ 1:** ఓ రోగికి మోకాళ్ళ నొప్పులు చాలా కాలంగా వేధిస్తున్నాయి. అంతర్జాలంలో, సామాజిక మాధ్యమాలలో చూసాడట, ఫలానా మూలిక రసం తాగితే బాధలు తగ్గుతాయని. ఇంకేముంది ఆ మూలికా రసం మోతాదుతో గానీ, కాలపరిమితితో గానీ నిమిత్తం లేకుండా ఓ సంవత్సరం నుండి వినియోగిస్తున్నాడు. ఏదో తెలియని అనారోగ్యం మొదలవడంతో ఓ ఆయుర్వేద వైద్యుడిని కలిసాడు. ఆయనకి విషయం అర్థమై అనారోగ్య నివారణకు మందులి చ్చారు. కానీ ఆ రోగి కొన్ని ఇతర రుగ్మతలతో బాధపడుతున్నాడు. ఈ పరిస్థితికి అధిక మోతాదులో ఆ మూలికా రసం వినియోగించడమనే కారణాన్ని తోసిపుచ్చలేము. కారణం ఇదే అయినా కాకపోయినా ఈ ఉపద్రవాల వలన ఇతనికి ఆయుర్వేద వైద్యమంటే అపరిమితమైన అనుమానాలు బయలుదే రాయి. దీనితో ఆసుపత్రుల వెంట తిరుగుతూ రోగ నిర్ధారణ కాక వేలకు వేలు ధారపోస్తున్నాడు. అంతే కాదు, ఆయుర్వేదం/మూలిక తన ఆరోగ్యాన్ని దెబ్బతీసిందనే అపోహలో ఉన్నాడు. **ఉదాహరణ 2:** సుమారు నాలుగేళ్ళ క్రితం ఓ పేషెంట్ పిలుపు మేరకు వారింటికి వెళ్ళాను, అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆయుర్వేద మందులు ఇచ్చాను, రెండోరోజే ఆపేసి ఆన్‌లైన్‌లో ఓ మందు చూసి తెప్పించి వాడాడు, తగ్గలేదు. ఇలా అప్పటినుండి ఇప్పటివరకు ఆన్‌లైన్‌లో తనకు తానే వెతకడం, దొరికిన మందులను ఆన్‌లైన్‌లో తెప్పించడం, రెండురోజులు వాడడం, ఉపశమనం లేకపోవడంతో మళ్ళీ మరొకటి తెప్పించడం ఇలా సాగిపోతూ ఉంది. ఓ వారం క్రితం ఆయనే ఫోన్ చేసి రమ్మన్నాడు. వెళ్ళాను, అదే అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మంచం వద్ద అట్టపెట్టెలో బోలెడు మందులు వృథాగా పడి ఉన్నాయి. కానీ రోగం తగ్గలేదు. ఇంతలో వారి కుటుంబ సభ్యురాలు ఓ బుట్టెడు ఓ మూలిక ఆకులు మిక్సీ పడుతూ నా కంటపడింది. విషయం తెలిసింది, సామాజిక మాధ్యమంలో చూసాడట, ఫలానా ఆకుల రసం తాగితే తన రోగం తగ్గుతుందని. ఇంకేముంది, వైద్య నిపుణుని సలహా గానీ, మోతాదుతో గానీ, కాలపరిమితితో గానీ సంబంధం లేకుండానే కొన్ని సంవత్సరాలనుండి ఓ బుట్టెడు ఆకులతో రసం చేయించుకుని ఇలా తాగుతున్నాడు. అనారోగ్యం నివారణ కాకపోగా కొత్త అనారోగ్యాలతో బాధపడుతున్నాడు. ఇలా వాడకూడదని చెప్పి మందులు ఇచ్చివచ్చాను. ఆ మరుసటిరోజే ఫోన్ చేసి మీరు ఇచ్చిన మందులకు తలనొప్పి తగ్గలేదు అని ఫిర్యాదు. ఒక్కరోజులోనే? ఒక్క మాత్రతోనే? రోగం నయమవడం సాధ్యమా? అంతర్జాలంలోనో, సామాజిక మాధ్యమాలలోనో మరొక సలహా దొరికిందని మనం ఇట్టే అర్థం చేసుకోవచ్చు.ఈ రకంగా సామాజిక మాధ్యమాలలో వెదకడం, నాణ్యతా ప్రమాణాలతో గానీ, వైద్య సలహాతో గానీ పని లేకుండానే తమకు తాముగా వైద్యం చేసుకుని దుష్పరిణామాలతో బాధపడుతున్న వారు రోజురోజుకూ పెరిగిపోతున్నారు. ఈ తత్వం గల వ్యక్తులకు ఒకదానిని మించి మరొకటి కనబడుతుంది. ఆ కనబడింది స్థిరంగా ఉండదు. వెంటనే మరొకటి కనబడుతుంది. ఈ తత్వం కలిగిన రోగులు ఏ వైద్యాన్నీ, ఏ వైద్యుడినీ, ఏ చికిత్సనూ, ఏ మందునూ, ఏ రకమైన పథ్య అపథ్య ఆహార నియమాలనూ స్థిరంగా నమ్మరు. ఆచరించరు. **మరొక ఉదాహరణ:** మరొక మిత్రుడికి ప్రతీ ఔషధం ఆన్‌లైన్‌లో చెక్ చేయడం. తీరా చెక్ చేసాక "అమ్మో ఈ మందులకు సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయి, ఆ సైడ్ ఎఫెక్ట్స్ నాకు వస్తే ఎలా?" అనే ధర్మసంకటంతో, లేనిపోని భయాందోళనలతో మందులు వాడడం మానేసేవాడు. వైద్య నిపుణులు మందులు రాసిచ్చినా సరే ఆ వెంటనే అంతర్జాలంలో తనిఖీ చేయడం, సైడ్ ఎఫెక్ట్స్ భయంతో మందులు వాడకం మానెయ్యడం. ఇలా ఏ మందూ వాడకుండా రకరకాల రోగాల తీవ్రతను పెంచుకుంటూ బాధపడుతున్నాడు. ఇలాంటివారు ఎంతటి నిపుణుడి సలహా అయినా ఓ పట్టాన నమ్మరు. **ముఖ్య విషయం గమనించాల్సింది:** ఔషధ వినియోగంపై అవగాహన ప్రతీ ఔషధం యొక్క వాడకం కొన్ని పరిమితులకు లోబడి ఉంటుంది. గర్భిణులకూ, పిల్లలకూ, వృద్ధులకూ కొన్ని జాగ్రత్తలతో మందులు వాడాల్సి ఉంటుంది. అలాగే ప్రతీ ఉత్పత్తిపైనా "చట్టబద్ధమైన హెచ్చరికలు", "మీ వైద్యుని సలహాతో" అని లాంఛనప్రాయంగా ముద్రించబడి ఉంటాయి. ఇవి రోగికీ, తయారీ కంపెనీకీ ముందు జాగ్రత్త కోసం మాత్రమే. అందుకే ఏ ఔషధమైనా వైద్యనిపుణుని సలహాపై మాత్రమే వినియోగించాలి. ఇలాంటివారు మందు ఉపయోగాలు నాలుగు పేజీలు రాసి ఉన్నాసరే పట్టించుకోరు. కానీ ఒకే ఒక్క లైన్ లో ఉండే "సైడ్ ఎఫెక్ట్స్" అనే వాక్యమొక్కటే వారికి భూతద్దంలో పెనుభూతంలా కనిపిస్తూ భయపెడుతూ ఉంటుంది. **మానసిక ఆందోళనలు: భ్రమలు, అపోహలు మరొక ఆందోళన:** మందుబిళ్ళ మింగాక అది పొట్టలో ఏమైనా హాని చేస్తుందేమో అనే ఆందోళనతో ఓ రోగి అర్ధరాత్రి ఫోన్ చేసాడు. "ఏ హానీ చేయదు, రోగాన్ని మాత్రమే తగ్గిస్తుంది" అని నచ్చజెప్పేటప్పటికి భళ్ళున తెల్లారిపోయింది. **మరొక రోగి పరిస్థితి:** ఇచ్చిన మందులలో ప్రతీ ఒక్క దానిపై ధర్మసందేహాలతో ప్రతీ మందు పేరునూ అంతర్జాలంలో అన్వేషించడం, ఈ మందులు తన రోగాలను తగ్గిస్తాయా లేక పెంచుతాయా అనే భయాందోళనలతో ఒక్కరు కాదు, ఇద్దరు కాదు, ఓ అరడజను వైద్యనిపుణులతో సలహాలూ, సంప్రదింపులూ, అనేకానేక అనుమానాల నివృత్తులతో సతమతమవుతున్నాడు. ఏ ఒక్క వైద్య సలహానూ నమ్మని పరిస్థితి. "నాకొచ్చిన రోగం ఏ వైద్యుడూ తగ్గించలేడు" అని తానే అంతిమ నిర్ణయానికి రావడం, బంధుమిత్రుల ఇళ్ళకు ప్రయాణం కట్టడం, వారి వారి "అయ్యో పాపం" అనే సానుభూతి మాటలతో మరికాస్త బెంబేలెత్తిపోవడం, నిత్యకృత్యమైపోయింది. ఇలాంటి రోగులు ఎవ్వరు ఎన్ని రకాలుగా ధైర్యం చెప్పినా తనను తాను నమ్మరు, అలాగే పక్కవారి మాటనూ నమ్మరు. అంతెందుకు, వైద్య నిపుణుని మాటా నమ్మరు. తన రోగం ప్రాథమిక దశలో ఉండి చికిత్సకు తగ్గే సూచనలున్నప్పటికీ, తన వ్యాధి కంటే ముదిరిపోయి ప్రాణాపాయ స్థితిలోవున్న రోగులకు సంబంధించిన సమాచారాన్నీ, వీడియోలనూ చూసి మరింత ఆందోళన చెందడం చూస్తుంటాము. ఇలాంటి ఉదాహరణలు ఎన్నో మన దైనందిన జీవితంలో తారస పడుతుంటాయి. **"ఇడియట్ సింద్రోమ్"ను పెంచే కారకాలు:** ఆయుర్వేద శాస్త్రంపై ఎప్పుడో, ఎక్కడో, ఏదో, అరకొరగా విని పావు జ్ఞానం కూడా లేని కొందరు తామే సర్వజ్ఞులమని రీల్స్ ద్వారా, టిక్ టాక్ ద్వారా, వీడియోలు సామాజిక మాధ్యమాలలోకి వదులుతూ లైకులూ, షేర్ లూ, సబ్‌స్క్రిప్షన్లూ, పారితోషికాలూ పొందుతూ "ఇడియట్ సింద్రోమ్" బాధితులను పెంచుతున్నారు. ఆయుర్వేదమంటే ఇంతేనా అనే చులకన భావం ఏర్పడడానికి కారణమవుతున్నారు. ఈ ఒక్కటే కాదు, మిగతా సమాచారం నమ్మదగినదో కాదో అయోమయానికి కూడా గురవుతున్నారు. ఈ సందర్భంలో ఇలాంటి అరకొర జ్ఞానంతో వచ్చే సమాచారం, నిజమైన శాస్త్రీయత, ప్రామాణికత కలిగిన సమాచారం పట్ల అనేకమైన అనుమానాలు కలిగిస్తూ వాటి విశ్వసనీయతను దెబ్బతీస్తున్నాయి. **ఏం జరుగుతోంది? ఏం జరగాలి?జరుగుతోందిలా:** రోగి వినియోగించిన మూలిక రసాన్ని/కషాయాన్నీ మోతాదులతో గానీ, కాల పరిమితులతో గానీ నిమిత్తం లేకుండా సుదీర్ఘకాలం వినియోగించడం. మూలికా ఔషధం ఎంత మోతాదులో, ఎంతకాలం వాడాలి అనే విషయం తెలుసుకోకుండా దీర్ఘకాలం పాటు వినియోగించడం, దాని పర్యవసానాలనూ, దుష్ఫలితాలనూ అనుభవించడం జరిగింది. మూలిక తన ధర్మాలనూ, బాధ్యతలను తాను సమర్థవంతంగానే నిర్వర్తించింది. ఏ అనుపానమూ లేకుండా నేరుగా ఆ మూలికా రసాన్ని ఓ గ్లాసు చొప్పున అనగా సుమారుగా 200 మి.లీ చొప్పున రోజుకు రెండుసార్లు సంవత్సరం కాలంపాటు సేవించాడు. **జరగాల్సింది:** ఏ మూలికా రసమైనా 10 మి.లీ నుండి 20 మి.లీ మధ్యలో అంతే మోతాదులో నీటిని కలిపి సేవించాలి. ఈ విధంగా ఓ మండలం అనగా నలభై రోజులు వాడితే సరిపోతుంది. **ఆయుర్వేద మహర్షుల మార్గదర్శనం:** చికిత్సకు నాలుగు పాదాలు ఈ సందర్భంగా ఆయుర్వేద మహర్షులు ఈ శ్లోకాల ద్వారా మనందరికీ మార్గనిర్దేశనం చేసియున్నారు: **శ్లోకం:** "భిషగ్ద్రవ్యాణ్యుపస్థాతారోగీ పాదచతుష్టయం…"అర్థం: వైద్యుడు, ఔషధ ద్రవ్యాలు, పరిచారకుడు, రోగి – ఇవి నాలుగూ చికిత్సకు నాలుగు పాదాలు. వీటిని "పాద చతుష్టయం" అంటారు. చికిత్స నిష్ఫలం కాకుండా ఉండాలంటే ఇతర అంశాలతోపాటు రోగికి ఈ నాలుగు గుణాలు ఉండాలి.అవి… జ్ఞాపకశక్తి, సూచనలను పాటించే తత్వం, భయపడకుండా ఉండడం, తాను అనుభవిస్తున్న లక్షణాలను అర్థమయ్యేలా వివరించగలగడం. చరక సంహిత, సూత్రస్థానం, నిర్దేశ చతుష్టం, అధ్యాయం–9 మరొక సందర్భంలో చికిత్స చేయదగని రోగులను గురించి చరక మహర్షులవారు ఈ విధంగా వివరించినారు."తా" ఇష్టమైనట్లు నడచువాడును, మరణేచ్ఛ గలవాడునూ, ఇంద్రియ బలము తగ్గినవాడునూ, వైద్యుని ఎదిరించువాడునూ, వైద్యునకేమి తెలియునని అలక్ష్యము చేయువాడునూ, ఔషధాదులయందు శ్రద్ధ లేనివాడునూ, ఔషధమునందు సందేహము గలవాడునూ, వైద్యుడు చెప్పినట్లు నడవనివాడునూ అగు రోగికి వైద్యుడు చికిత్స చేసిన ఎడల అవమానమును పొందును. **వైద్యుని శక్తిని గురించి ఈ విధంగా:** శ్లోకం: "వ్యాధేస్థత్వపరిసం వేదనాయా శ్చ నిగ్రహః ఎఏత ద్వైద్యస్య వైద్యత్వం న వైద్యః ప్రభు రాయుషః ఎఎ"తాత్పర్యం: వ్యాధి యొక్క నిశ్చయమును ఎరుగుట, రోగమును తొలగించుట, ఈ పనులను వైద్యుడు చేయును, గాని ఆయుష్యమునకు కర్త కానేరడు.ఆయుర్వేద మహర్షులు చెప్పిన అంశములతో, ఈ "ఇడియట్ సింద్రోమ్" బారిన పడిన వారి లక్షణాలలో చాలావరకు సరిపోలుతున్నాయి. **రూఢి పరచుకోవాలి:** పరిష్కార మార్గాలుఇలాంటి తత్వం గలిగిన రోగులు ముఖ్యంగా అనుసరించాల్సింది, చూసినదీ, చదివినదీ, విన్నదీ ఒకటికి రెండుసార్లు రూఢిపరుచుకోవడం, సంబంధిత నిపుణుల సలహాలూ, సంప్రదింపులూ, తగిన చికిత్సలూ పొందడం తప్పనిసరిగా ఆచరించాలి. అంతర్జాలంలోనో, సామాజిక మాధ్యమాలలోనో చూసే, వినే, చదివే అంశాలపై, మరీ ముఖ్యంగా ఆరోగ్య సంబంధ, ఔషధ, చికిత్సా సంబంధమైన అంశాలపట్ల అవగాహన పెంచుకోవాల్సిందే. కానీ అదే సమయంలో ఒకటికి రెండుసార్లు తనిఖీ చేసుకోవడం, లేక వైద్య సలహాపై ఆచరించడం, అనుసరించడం సర్వదా శ్రేయోదాయకం. ఆయుర్వేద ఔషధాలు వైద్యుల సలహాలతో, తగిన రీతిలో, తగిన మోతాదులో, తగిన కాలపరిమితిలో వినియోగించుకుంటే ఆ ఔషధం ఆయువునూ, ఆరోగ్యాన్నీ కాపాడుతుంది. లేదంటే దుష్ఫలితాల బారినపడి శరీరం కొత్త రోగాల పాలై ఇల్లూ ఒళ్ళూ గుల్ల అవుతాయి."అతి సర్వత్ర వర్జయేత్" – అతి అనేది ఏ ఒక్కదానికో పరిమితం కాదు, సర్వ విషయాలలోనూ, సర్వకాల సర్వావస్థలలోనూ అతిని వర్జించాల్సిందే. అతి అనేది ఎప్పుడూ ప్రమాదకరమే. మన విజ్ఞతే మనల్ని కాపాడుతుంది.మన అందరి సమిష్టి కృషితో ఈ "ఇడియట్ సింద్రోమ్" రుగ్మతను నియంత్రిద్దాం."శతం జీవ శరదో వర్ధమానఃశత హేమన్తాన్ఛతమ్ వసంతాన్"అర్థం: "వంద శరత్తులూ, వంద హేమంతాలూ, వంద వసంతాలూ, వర్ధిల్లుతూ జీవించండి."



పారంపర్య ఆయుర్వేద వైద్యులు
రామడుగు వీరభద్రా చారీ

## ప్రభుత్వపాఠశాలల అభివృద్ధికి
# దాతలు సహకరించాలి...

- జిల్లా విద్యాశాఖాధికారి రాధా కిషన్...

**తొలి అక్షరం/పాపన్నపేట, జులై 15:** ప్రభుత్వ పాఠశాలల సర్వతోముఖాభివృద్ధికి విద్యావేత్తలు, దాతలు సహాయ సహకారాలు అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ సూచించారు, ఆయన మంగళవారం మండల కేంద్రమైన పాపన్నపేట లోని చిన్న, పెద్ద హరిజనగడ్డ ల తో పాటు ప్రాథమిక, పాఠశాల విద్యార్థులకు నోట్బుక్స్ బ్యాగులు వాటర్ బాటిల్స్ పెన్ను పెన్సిలను ఎంఈఓ ప్రతాప్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ తో కలసి ఆయన చేతుల మీదుగా అందించారు. వీటిని అమెరికా దేశ మాజీ అధ్యక్షులు బరాక్ ఒబామా వ్యక్తిగత వైద్యులు మన్నే ఉపేందర్ తమ సొంత డబ్బులతో అందించారు. ఉపేందర్ పాపన్నపేట ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి అవడం గమనార్హం, ఉపేందర్ మండల వ్యాప్తంగా విద్యార్థుల అభివృద్ధి కోసం లక్షలాది రూపాయలు వెచ్చిస్తూ వివిధ వస్తువులు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా డిఇఓ ఉపేందర్ సేవలను ప్రశంసించారు. అనంతరం పాపన్నపేట ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ



సందర్భంగా పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు మంగ నరసింహులు రూపొందించిన పాఠ్య ప్రణాళికలను ఆయన చేతులమీదుగా విడుదల చేశారు, అనంతరం పాఠశాల రికార్డులను, ఉపాధ్యాయుల అటెండర్స్ రిజిస్టర్ పరిశీలించారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ పనితీరును అభినందించారు ఆయన వెంట ఉపాధ్యాయులు అంజా గౌడ్ ,నాగరాజు రమేష్ ,సుభాష్ తదితరులున్నారు.



# అందుకే పుకార్లను నమ్మరాదు : నిధి అగర్వాల్

ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తాజా చిత్రం 'హరిహర వీరమల్లు' సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడుతోంది. ఈ క్రమంలో, హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రమోషన్లలో పాల్గొంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో నిధి మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఈ సినిమా షూటింగ్ చాలా టైమ్ తీసుకుందని కొందరు అంటున్నారని... పవన్ కల్యాణ్ పాలిటిక్స్ లో ఉంటూనే సినిమాకు చాలా సమయాన్ని కేటాయించారని చెప్పింది. ఆయన ఎంతో కష్టపడ్డారని తెలిపింది. మూవీకి అంత సీన్ లేదని, అందుకే లేట్ అవుతోందని కామెంట్స్ వచ్చాయని... ట్రైలర్ వచ్చాక వాటికి చెక్ పడిందని నిధి వ్యాఖ్యానించింది. సినిమా అద్భుతంగా ఉందనే కామెంట్లు ఇప్పుడు వస్తున్నాయని... అందుకే పుకార్లను నమ్మరాదని చెప్పింది. మరోవైపు ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ ఈ నెల 20న వైజాగ్ లో నిర్వహించనున్నారు.



# జూనియర్ ఎన్టీఆర్, త్రివిక్రమ్ శ్రీనివాస్ సినిమాపై కీలక అప్డేట్ ఇచ్చిన నాగవంశీ

ఎన్టీఆర్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్లో ఓ పౌరాణిక చిత్రం రానున్న సంగతి తెలిసిందే. సితార ఎంటర్టైన్ మెంట్స్ బ్యానర్ లో నాగవంశీ ఈ సినిమాను భారీ రేంజ్ లో నిర్మించబోతున్నారు. ఈ సినిమాకు సంబంధించి నాగవంశీ కీలక అప్డేట్ ఇచ్చారు. సీనియర్ ఎన్టీఆర్ ను రాముడిగా, కృష్ణుడిగా చూసిన తనకు జూనియర్ ఎన్టీఆర్ ను దేవుడుగా చూపిస్తున్నాననే ఆనందం ఉందని నాగవంశీ తెలిపారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. వెంకటేశ్, త్రివిక్రమ్ సినిమా ఆగస్ట్ నుంచి ప్రారంభమవుతుందని... వచ్చే ఏడాది మధ్యలో తారక్ తో సినిమాను ప్రారంభిస్తామని తెలిపారు. విజయ్ దేవరకొండ ఏం మాట్లాడినా తప్పుగా అర్థం చేసుకుంటున్నారని నాగవంశీ అన్నారు. ఆయనను ప్రేక్షకులు ఎందుకు టార్గెట్ చేస్తున్నారో అర్థం కావడం లేదని చెప్పారు. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ సినిమా 'వార్ 2' ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమా గురించి నాగవంశీ మాట్లాడుతూ... ఈ చిత్రంలో తారక్ పరిచయ సన్నివేశం సినిమాకే హైలైట్ గా ఉంటుందని చెప్పారు. తారక్, హృతిక్ ల మధ్య ఫైటింగ్ సీన్ అద్భుతంగా ఉంటుందని... ఆ ఒక్క సీన్ చూసే తాను ఈ సినిమాను తెలుగులో రిలీజ్ చేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. ఈ చిత్రంలో ఎన్టీఆర్ కేవలం కొన్ని నిమిషాలు మాత్రమే కనిపిస్తారనేది వదంతులు మాత్రమేనని... ఇద్దరికీ సమానమైన నిడివి ఉందని చెప్పారు

# రాజాసాబ్ ఎంట్రీ కోసం అదిరిపోయే ప్లాన్!

ప్రభాస్ నటిస్తున్న 'ది రాజాసాబ్' సినిమాపై మొదట్లో అంతగా అంచనాలు లేకపోయినా, ఇప్పుడు మాత్రం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఇటీవల వచ్చిన టీజర్, ఫస్ట్ లుక్ పోస్టర్లు ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి. ప్రభాస్ నయా లుక్‌కి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. మాస్, కామెడీ, హారర్ కలయికలో దర్శకుడు మారుతి తీస్తున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ పై ఇప్పుడు భారీ బజ్ ఏర్పడింది. ఇప్పటికే ప్రభాస్ కెరీర్‌లో వరుసగా భారీ పాన్ ఇండియా సినిమాలు ఉండగా, వీటన్నిటికీ భిన్నంగా 'ది రాజాసాబ్' డిఫరెంట్ హారర్ సినిమా కావడం విశేషం. ఇందులో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధి కుమార్ కథానాయికలుగా నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ విలన్‌గా కనిపించనున్నారు. థమన్ సంగీతం అందిస్తుండగా, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. ఇక తాజా సమాచారం ప్రకారం, ప్రస్తుతం సినిమా షూటింగ్ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో శరవేగంగా జరుగుతోంది. ప్రభాస్‌పై ఓ కీలక సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు. ఈ సన్నివేశం సినిమాకు ముఖ్యమైన భాగమని సమాచారం. త్వరలోనే ప్రభాస్ ఇంట్రడక్షన్ సీన్ కోసం ప్రత్యేకంగా ఒక పాటను కూడా షూట్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ పాటకు థమన్ ఓ అదిరిపోయే ట్యూన్ ఇచ్చాడట. అయితే, ఈ ఇంట్రడక్షన్ పాటలో ఓ హీరోయిన్ కూడా కనిపించనుందని టాక్. అంతా ఊహిస్తున్నట్లుగా కరీనా కపూర్, అలియా భట్‌లు మాత్రం ఈ పాటలో లేరట. మరి ఆ హీరోయిన్ ఎవరు? అనేది మాత్రం ఇంకా సస్పెన్స్‌గానే ఉంచారు. ఈ సీక్రెట్ బయటపడ్డాక సినిమాపై మరింత హైప్ ఏర్పడే అవకాశం ఉంది. దర్శకుడు మారుతి ప్రస్తుతం పూర్తిగా సినిమా మీదే ఫోకస్ పెట్టి, త్వరగా షూటింగ్ పూర్తి చేసి డిసెంబర్ 5న రిలీజ్ చేయాలని చూస్తున్నాడు. ఆల్రెడీ వాయిదాలు వచ్చిన నేపథ్యంలో ఈసారి జాప్యం లేకుండా పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్నాడు. విజువల్స్, కామెడీ, సాంగ్స్‌తో కలిపి ఓ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా మలిచే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తానికి, 'ది రాజాసాబ్' మొదటి సమయంలో అంచనాలు తక్కువగా ఉన్నా.. ఇప్పుడు మాత్రం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న మూవీగా మారిపోయింది. ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్, కొత్త పాట వివరాలు సినిమాపై క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ఒకవేళ ఈ సినిమా హిట్ అయితే.. సీక్వెల్ కూడా లైన్ లోకి వస్తుందని ముందే ఓ హింట్ అయితే ఇచ్చారు.



# బంగారు వర్ణంలో మెరుస్తున్న జాన్వీ

అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలుగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన జాన్వీ కపూర్ చాలా తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపును దక్కించుకుంది. తల్లి పేరు, తండ్రి బ్రాండ్ ఇమేజ్‌ను వినియోగించుకోకుండానే సినిమా ఆఫర్లు దక్కించుకునే స్థాయికి ఎదిగింది. బాలీవుడ్‌లో ఈమె చేసిన మొదటి సినిమా నుంచి మొన్న వచ్చిన హెూమ్బౌండ్ సినిమా వరకు నిరాశనే మిగిల్చాయి. కొన్ని సినిమాలు నటిగా గుర్తింపు తెచ్చి పెట్టినప్పటికీ ఏ ఒక్క సినిమా కమర్షియల్‌గా బ్లాక్ బస్టర్ విజయాలను సొంతం చేసుకోలేక పోయాయి. దాంతో ఈ అమ్మడు బాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో ఈమె చేసిన దేవర సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. దేవర విజయంతో టాలీవుడ్‌లో వరుస ఆఫర్లను ఈ అమ్మడు సొంతం చేసుకుంటుంది. ఇప్పటికే రామ్ చరణ్ తో కలిసి బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బడ్జెట్ మూవీలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మరో తెలుగు సినిమాకు కమిట్ అయిన జాన్వీ వచ్చే ఏడాదిలో ఆ సినిమా షూటింగ్‌లో పాల్గొనే అవకాశాలు ఉన్నాయి. తెలుగులో వరుస ఆఫర్లు వస్తున్నా ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటున్న జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో మాత్రం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో సందడి చేసేందుకు గాను రెడీ అవుతోంది. త్వరలో జాన్వీ కపూర్ 'సన్నీ సంస్కారీ కి తులసి కుమారి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమాలో తులసి కుమారి పాత్రలో జాన్వీ కపూర్ కనిపించబోతుంది. ఇప్పటికే విడుదల కావాల్సిన ఈ సినిమా వాయిదాల మీద వాయిదాలు పడుతూ వస్తోంది. మొన్నటి వరకు సెప్టెంబర్‌లో ఈ సినిమాను విడుదల చేస్తామంటూ చెబుతూ వచ్చిన మేకర్స్ ఇప్పుడు కొత్త డేట్‌ను అక్టోబర్‌కి మార్చారు. అక్టోబర్ 2, 2025న ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. కొత్త విడుదల తేదీని ప్రకటించేందుకు గాను మేకర్స్ జాన్వీ కపూర్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఆ పోస్టర్‌లో తులసి కుమారిగా జాన్వీ కపూర్‌ను చూడవచ్చు. చీర కట్టులో జాన్వీ కపూర్ నడుము అందం చూపిస్తూ కవ్విస్తుంది. బంగారు వర్ణపు బ్యాగ్ గ్రౌండ్‌తో పాటు, అదే కలర్ చీర, బ్లౌజ్ ధరించిన జాన్వీ కపూర్ చూపు తిప్పనివ్వడం లేదు.




# 18న ఫస్ట్ సింగిల్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని 'ఆంధ్ర కింగ్ తాలూకా'లో రిఫ్రెషింగ్ అవతార్‌లో కనిపించనున్నాడు. ఇందులో అతను సినిమా అభిమానిగా అలరించనున్నాడు. మహేష్ బాబు పి దర్శకత్వంలో ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కీలకమైన నెల రోజుల షెడ్యూల్ జరుగుతోంది. వివేక్,– మెర్విన్ ద్వయం స్వరపరిచిన మ్యూజిక్ ఆల్బమ్ నుంచి ఫస్ట్ సింగిల్ జూలై 18న విడుదలవుతుంది. ట్రాక్ కోసం ప్రమోషనల్ పోస్టర్‌లో రామ్ ఉత్సాహంగా తెరచాపతో నాటు పడవపై ప్రయాణిస్తున్నట్లు కనిపించడం ఆకట్టుకుంది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు.



# మంచి సందేశాన్నిచ్చే చిత్రం

తూలికా తనిష్క్ క్రియేషన్స్ బ్యానర్‌పై అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో బెల్లి జనార్థన్ నిర్మాతగా ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'పోలీస్ వారి హెచ్చరిక'.( ఈ చిత్ర తొలి టికెట్ లాంచ్ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిర్మాత బెల్లి జనార్ధన్ మాట్లాడుతూ మంచి కంటెంట్ ఉన్న ఈ సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తారని (%ఖబసఱవఅషవ శ్రీశీజవ టఱశ్రీఎ%)కోరుకుంటున్నానని తెలిపారు. దర్శకుడు బాబ్జి మాట్లాడుతూ "పోలీస్ వారి హెచ్చరిక చిత్రం ఇతర సినిమాల కంటే కాస్త భిన్నంగా ఉండబోతుంది. ఈ సినిమాలో నెగటివ్ క్యారెక్టర్ల మధ్య మంచి సన్నివేశాలు ఉండబోతున్నాయి. వారి మధ్య ప్రేమ, పాటలు ఉండబోతున్నాయి. ఒక మంచి సందేశాన్ని ఈ చి త్రంతో ప్రేక్షకులకు తెలుపబోతున్నాము"అని అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టి కవి బెల్లి యాదయ్య, సన్నీ అఖిల్, జయ వాహిని పాల్గొన్నారు.

